# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

prajakshetram.in



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా

రిపోర్టర్లు కావలెను

అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459



సంపుటి - 01 | సంచిక - 222 | హైదరాబాద్ | సోమవారం | 25- 11 -2024 | పేజీలు - 6 | వెల.4/-


# తెలంగాణలో కొత్త రైళ్ల కూత!

- తెలంగాణ బీజేపీ ఆసక్తికర పోస్ట్
- తెలంగాణలో కొత్త రైళ్ల కూత అంటూ తెలంగాణ బీజేపీ వెల్లడించింది.





**హైదరాబాద్ నవంబర్ 24 (ప్రజాక్షేత్రం):**

తెలంగాణలో కొత్త రైళ్ల కూత అంటూ తెలంగాణ బీజేపీ వెల్లడించింది. ఈ మేరకు ఆదివారం ఎక్స్ వేదికగా ఆసక్తికర పోస్ట్ చేసింది. కొత్త స్టేషన్ల నిర్మాణంలో, కొత్త రైళ్లు తెలంగాణకు రావడంతో కేంద్రం కృషి, మోడీ సారథ్యంలో తెలంగాణ రైల్వే రూపురేఖలు మారాయని పేర్కొంది. యూపీఏతో పోల్చితే.. ఎన్డీఏ ప్రభుత్వంలో మెరుగైన వసతులు కల్పించినట్టు తెలిపింది.ఎన్డీఏ ప్రభుత్వం 2024 -25 గాను రూ.5,071 కోట్లతో కొత్త లైన్ల నిర్మాణం, విద్యుద్దీకరణ, డబ్లింగ్ పనులు చేపట్టిందని పేర్కొంది. కాంగ్రెస్‌తో పోల్చితే ఎన్డీఏ హయాంలో పదేళ్లలో 20 శాతం బడ్జెట్ కేటాయింపులు పెరిగాయని వెల్లడించింది. ఏడాదికి సగటున 35 కిలోమీటర్ల కొత్త లైన్ల నిర్మాణం, 6 స్టేషన్లకు కొత్త భవనాలు, అధునాతనంగా 27 స్టేషన్లు, అందుబాటులోకి 73 కొత్త రైళ్లు అంటూ తెలంగాణ బీజేపీ ట్వీట్ చేసింది.




## - కేటీఆర్ ఫెయిల్.. రంగంలోకి కవిత..
## - కేసీఆర్ నయా ప్లాన్ ఇదేనా?

**హైదరాబాద్ నవంబర్ 24 (ప్రజాక్షేత్రం):**

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత మళ్లీ రాజకీయాల్లో యాక్టివ్ అయ్యారు. అటు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతూనే ఇటు ప్రజాక్షేత్రంలోనూ అడుగుపెట్టారు. ఇటీవల అదానీ కేసు విషయంలో కవిత కేంద్రంపై విమర్శలు కురిపించిన సంగతి తెలిసిందే. ఆ తరవాత గురుకులలో ఫుడ్ పాయిజన్ కు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినిని పరామర్శించి కాంగ్రెస్ సర్కార్ పై విమర్శలు కురిపించారు. దీంతో కవితక్క ఈజ్ బ్యాక్ అని ఆ పార్టీ నేతలు, జాగృతి తమ్ముళ్లు సంబురాలు చేసుకుంటున్నారు. అయితే కవిత రీఎంట్రీ పార్టీ కార్యకర్తల్లో జోష్ పెంచినా అన్న కేటీఆర్ కు మాత్రం పోటు తప్పదనే వార్తలు గుప్పుమంటున్నాయి.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి


మిగతా 2లో...



# అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి




2 లో


### జార్ఖండ్‌లో ఇండియా కూటమి నేతగా సొరెన్
# ఏకగ్రీవ ఎన్నిక




2 లో


# సంక్షేమ పథకాలు వద్దంటూ కేటీఆర్ సంకల్ప దీక్ష చేస్తారా

- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు




**ధర్మారం నవంబర్ 24 (ప్రజాక్షేత్రం):**

సంక్షేమ పథకాలు వద్దంటూ కేటీఆర్ సంకల్ప దీక్ష చేస్తాడా అని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ధర్మారం మండలంలో పర్యటించిన మంత్రి మీడియాతో మాట్లాడారు. తమ ప్రభుత్వం స్పష్టమైన వైఖరితో ముందుకు వెళ్తుందని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్తామని చెప్పారు. మాజీ మంత్రి కేటీఆర్ అధికారం కోల్పోయి కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై సంకల్ప దీక్షలు చేస్తామని హైదరాబాద్ లో కేటీఆర్ మాట్లాడిన మాటలకు మంత్రి శ్రీధర్ బాబు కౌంటర్ ఇస్తూ ప్రజలకు సంక్షేమ పథకాలను


మిగతా 2లో...


# ప్రభుత్వాలు శాశ్వతం కాదు..

- పోలీసులకు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ హితవు



**హైదరాబాద్ నవంబర్ 24 (ప్రజాక్షేత్రం):**

సీఎం రేవంత్ రెడ్డి సొంతూరు కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పాంకుంట్ల సాయిరెడ్డి ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమని బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. నాగర్‌కర్నూలు జిల్లా కల్వకుర్తి ప్రభుత్వ దవాఖాన మార్చురీలో ఉన్న సాయిరెడ్డి భౌతిక కాయానికి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నివాళులర్పించారు. సాయిరెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించారు. అనంతరం ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. తన చావుకు సీఎం రేవంత్ రెడ్డి బ్రదర్స్ కారణమని సాయిరెడ్డి తన సూసైడ్ నోట్‌లో పేర్కొన్నారని తెలిపారు. అయినప్పటికీ పోలీసులు 108 బీఎన్ఎస్ కింద కేసులు ఎందుకు నమోదు చేయడం లేదని ప్రశ్నించారు. సీఎం బ్రదర్స్ రాజ్యాంగేతర శక్తులుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వాలు శాశ్వతం కాదని.. రాజ్యాంగానికి లోబడి విధులు నిర్వహించాలని పోలీసులకు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ హితవు పలికారు. సాయిరెడ్డి మృతికి బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్యాయానికి గురైన వారి తరఫున బీఆర్ఎస్ పార్టీ ప్రశ్నిస్తూనే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

# ప్రాణం పోయినా.. కానీ బీఆర్ఎస్‌ను పొగడను


- బండ్ల గణేష్ సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్ నవంబర్ 24 (ప్రజాక్షేత్రం):**

సినీ నటుడు, నిర్మాత బండ్ల గణేష్ మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాజాగా ఆయన ఓ చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడిన మాటలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. బీఆర్ఎస్ పార్టీపై అసహనం వ్యక్తం చేశారు. గతంలో రాష్ట్రాన్ని శాసిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఎదురు తిరిగానని బండ్ల గణేష్ అన్నారు. ప్రాణం పోవడానికైనా సిద్ధపడతా.. కానీ బీఆర్ఎస్‌ను పొగడనని సంచలన వ్యాఖ్యలు చేశారు. నేను.. కాంగ్రెస్.. కాంగ్రెస్.. కాంగ్రెస్ అంటూ చెప్పుకొచ్చారు. తాను 2000 సంవత్సరం నుంచి పార్టీకి సన్నిహితంగా ఉన్నట్లు తెలిపారు. తనకు ఇష్టమైన నటుడు చిరంజీవి పార్టీ పెట్టిన సమయంలో కూడా పార్టీ మారలేదన్నారు. అదేవిధంగా జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ పార్టీ పెట్టిన కూడా పోలేదని, తనకు కాంగ్రెస్ పార్టీ అంటే అంత అభిమానమని చెప్పారు. మరోవైపు మన ఇండియాలో ఉన్నటువంటి 29 రాష్ట్రాల్లో బెస్ట్ సీఎం ఎవరైనా ఉన్నారంటే అది రేవంత్ రెడ్డి మాత్రమేనని కొనియాడారు. రేవంత్ రెడ్డి సీఎం అయినప్పటికీ ఆయనకు మాత్రం ఆ అహం లేదన్నారు.

# యాదగిరిగుట్టలో భక్తుల రద్దీ



**యాదగిరిగుట్ట నవంబర్ 24 (ప్రజాక్షేత్రం):**

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయానికి భక్తుల రద్దీ పెరిగింది. స్వామి వారిని దర్శించుకోడానికి ప్రముఖులు, భక్త జనం పోటెత్తారు. ఆదివారం సెలవు దినం కావడంతో స్వామి వారి దర్శనానికి భక్తులు బారులు తీరారు. శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ధర్మ దర్శనానికి సుమారు 2 గంటల సమయం, ప్రత్యేక దర్శనానికి గంట సమయం పడుతోంది. దీంతో క్యూ లైన్‌లో భక్తులు వేచి ఉన్నారు. శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత పూజల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. యాదగిరిగుట్ట లక్ష్మీనృసింహుడి క్షేత్రం ఆదివారం భక్తజనసంద్రమైంది. కార్తీక మాసం, వారాంతపు సెలవుదినం కావడంతో ఇష్టదైవాలను దర్శించుకునేందుకు భక్తులు పెద్దసంఖ్యలో క్షేత్రానికి చేరుకున్నారు. స్వామి వారి నిజాభిషేకం, అర్చన, నిత్య కళ్యాణం, శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రత పూజల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. వాహనాలతో పార్కింగ్ స్థలం నిండిపోగా క్షేత్రం చుట్టూ ఉన్న రింగ్‌రోడ్డులో కూడా వాహనాలను పార్కింగ్ చేశారు. కార్తీకమాసం


2లో..

ప్రజాక్షేత్రం PRAJA KSHETRAM
సోమవారం 25 నవంబర్ 2024

# కేసీఆర్‌కి బిగ్ షాక్..

## - కాంగ్రెస్‌లోకి మల్లారెడ్డి..?
## - మరో ఇద్దరు ఎమ్మెల్యేలు

హైదరాబాద్ నవంబర్ 24 (ప్రజాక్షేత్రం):

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, అందులోనూ రోజు కేటీఆర్ చుట్టూ తిరిగే ఇద్దరు ముగ్గురు ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారని పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ పెద్ద బాంబే పేల్చారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటుకు సంబంధించి హైకోర్టు తీర్పు నేపథ్యంలో ఆయన చేసిన వ్యాఖ్యలతో బిఆర్ఎస్ పార్టీలో అలజడి మొదలైందంట. మొన్నటి వరకు అనర్హతవేటు భయంతో ఆగిపోయిన ఎమ్మెల్యేలు ఇక కారు దిగేస్తారని గులాబీ నేతలు కలవరపడుతున్నారంట. కేటీఆర్‌తో సన్నిహితంగా ఉండే వాళ్లే వెళ్లిపోతే ఇక పార్టీలో మిగిలేదవరన్న చర్చ గులాబీ శ్రేణుల్లో జరుగుతుంది. ఇంతకీ కాంగ్రెస్‌తో టచ్‌లో ఉన్న ఇద్దరు ముగ్గురు ఎమ్మెల్యే లెవరు?
పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని న్యాయపోరాటానికి దిగిన బీఆర్ఎస్‌కు హైకోర్టులో చుక్కెదురైంది . కాంగ్రెస్‌లో చేరిన తమ పార్టీ ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని బీఆర్ఎస్ నేతలు కోర్టు కెక్కారు .. అయితే హైకోర్టు ఇచ్చిన తీర్పుతో బీఆర్ఎస్ ఆశలపై నీళ్లు చల్లినట్లైంది. అనర్హతపై స్పీకర్ నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును డివిజన్ బెంచ్ కొట్టేసేంది.స్పీకర్ కు ఎలాంటి టైం బాండ్ లేదని డివిజన్ బెంచ్ స్పష్టం చేయడంతో.. స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకోబోతున్నారనేది ఆసక్తిగా మారింది. మరోవైపు మళ్లీ వలసలపర్వానికి తెర లెగుస్తుందన్న టెన్షన్ గులాబీ నేతల్లో మొదలైందంట.
పార్టీ ఫిరాయింపులపై స్పీకర్‌దే తుది నిర్ణయమని హైకోర్టు స్పష్టం చేసింది. స్పీకర్‌కు టైం బాండ్ విధించలేమంటూ డివిజన్ బెంజ్ సింగిల్ జడ్జ్ ఇచ్చిన ఉత్తర్వులను కొట్టేసింది. రీజనబుల్ టైంలో స్పీకర్



నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు సూచించింది. కంటోన్మెంట్ ఉపఎన్నికలో బీఆర్ఎస్ సిట్టింగు సీటు కాపాడుకోలేక పోయింది. కాంగ్రెస్ గెలుపుతో బీఆర్ఎస్ బలం 38కి తగ్గిపోయింది. ఇప్పటి వరకూ 9 మంది ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మెల్సీలు గులాబీ పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, ఖైరతాబాద్ శాసనసభ్యుడు దానం నాగేందర్, భద్రాచలం శాసనసభ్యుడు తెల్లం వెంకట్రావు, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ కాంగ్రెస్‌లో చేరిన వారిలో ఉన్నారు. దీంతో అసెంబ్లీలో కాంగ్రెస్ ఎమ్మెల్యేల బలం 73కు చేరుకుంది. మరో 20 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, 10 మంది ఎమ్మెల్సీలు కాంగ్రెస్‌లో చేరడానికి క్యూలో ఉన్నారన్న ప్రచారం జరిగింది. ఆ క్రమంలో హైకోర్టు తీర్పు తర్వాత పీసీసీ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ చేసిన వ్యాఖ్యలతో గులాబీ శిబిరంలో పెద్ద బాంబే పేలిందంట. బీఆర్ఎస్ పార్టికి ఎమ్మెల్యేలు, అందులోనూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చుట్టూ తిరిగే ఇద్దరు ముగ్గురు ఎమ్మెల్యేలు కూడా తమతో టచ్‌లో ఉన్నారని పీసీసీ అధ్యక్షుడు పేర్కొన్నారు.మహేష్ గౌడ్ వ్యాఖ్యలతో రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికర చర్చ మొదలైంది. ఎవరా ఆ ముగ్గురు ఎమ్మెల్యేలని పొలిటికల్ సర్కిల్లో ఎవరికి వారు ఆరాలు తీస్తున్నారంట. అయితే గ్రేటర్ హైదరాబాద్ నుంచి గెలిచిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలే హస్తం గూటికి వెళ్తారన్న టాక్ వినిపిస్తుంది. ఈ మధ్య కాలంలో మాజీ మంత్రి మల్లారెడ్డి, ఆయన అల్లుడు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి బీఆర్ఎస్ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం లేదు. జి హెచ్ ఎం సి ఎన్నికల కంటే ముందే ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి హస్తం గూటికి వస్తారని మొదటి నుంచి టాక్ వినిపిస్తుంది.అలాగే మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డిల పొలిటికల్ ఫ్యూచర్‌పై రకరకాల ప్రచారాలు జరుగుతున్నాయి. అదలా ఉంటే కేటీఆర్ కు ఈ మధ్య కాలంలో అత్యంత సన్నిహితంగా ఉండే ఎమ్మెల్యేల్లో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, కోరుట్ల ఎమ్మెల్యే డా. సంజయ్ , కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ సన్నిహితంగా ఉంటున్నారు. వారిలో కౌశిక్‌రెడ్డి వస్తానన్నా కాంగ్రెస్‌లో చేర్చుకునే పరిస్థితి లేదంటున్నారు. ఆ క్రమంలో మమేష్‌గౌడ్ చెప్పిన.. ఆ ముగ్గురూ.. ఎవరనేది హాట్ టాపిక్‌గా మారింది.హస్తం గూటికి వస్తే మంత్రి వర్గంలో చోటు కోసం బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆశపడుతున్నారంట. అయితే ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి మంత్రి వర్గంలో చోటు లేదని కాంగ్రెస్ ఇప్పటికే తేల్చి చెప్పింది. డిసెంబర్ 7 తరువాత మంత్రి వర్గ విస్తరణ ఉండే అవకాశం ఉందంటున్నారు. ఈలోపే బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరుతారని మహేష్ కూమార్ గౌడ్ చెప్తున్నారు. పార్టీలో కేసీఆర్, కేటీఆర్ వైఖరితోనే పార్టీ మారేందుకు ఎమ్మెల్యేలు సిద్ధం మవుతున్నారని బీఆర్ఎస్ వర్గాలే అంటున్నాయి. కేసీఆర్ ఫాంహౌస్‌కే పరిమితమవుతుండటంతో పెత్తనం చేస్తున్న కేటీఆర్ వైఖరి సీనియర్స్ కు తలనొప్పిగా మారిందంట. కేటీఆర్ కొందరిని మాత్రమే కలుపుకొని పోతున్నారని పార్టీలో చర్చ నడుస్తుంది. పార్టీకి నష్టం కలిగించే వారిని కేటీఆర్ ప్రోత్సహిస్తున్నారని సీనియర్లు అసంతృప్తితో ఉన్నారంట. కేటీఆర్ వైఖరి అలాగే కొనసాగితే రానున్న రోజుల్లో హస్తం గూటికి మరికొందరు ఎమ్మెల్యేలు చేరడం ఖాయమని బీఆర్ఎస్ వర్గాలే అంటుండట గమనార్హం.

## సంక్షేమ పథకాలు వద్దంటూ కేటీఆర్ సంకల్ప దీక్ష చేస్తారా

మెదటిపేజీ తరువాయి

పారదర్శకంగా అందిస్తుంటే వద్దంటూ సంకల్ప దీక్షలు చేస్తారా అని ప్రశ్నించారు. 11 నెలల కాలంలోనే రాష్ట్రాన్ని అల్లావుద్దీన్? అద్భుత ద్వీపంలా ఎలా చేస్తారో మాజీ మంత్రి కేటీఆర్ చెప్పాలన్నారు. బీఆర్ఎస్ పార్టీలో ఉన్న పోటీని తట్టుకుని, రాజకీయ ఉనికిని కాపాడుకోవడం కోసమే బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. సమావేశంలో పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్, కరీంనగర్ సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కోయా హర్ష, కాళేశ్వరం ప్రాజెక్ట్ ఈఈ నూనె శ్రీధర్, ఇరిగేషన్ అధికారులు, కాంగ్రెస్ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 26 ఏళ్ల తర్వాత కలుసుకున్న సెవెంత్ క్లాస్ విద్యార్థులు



శంకర్ పల్లి నవంబర్ 24 (ప్రజాక్షేత్రం):

శంకర్ పల్లి మండల పరిధిలోని టంగటూరు ప్రాథమిక పాఠశాలలో ఆదివారం 1997-98 సంవత్సరంలో ఏడో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు 26 సంవత్సరాల తర్వాత తిరిగి కలుసుకున్నారు. బాల్యంలో విడిపోయిన స్నేహితులు మళ్లీ కలుసుకున్నారు. కీర్తిశేషులు నారాయణ సార్ ని విద్యార్థులు స్మరించుకున్నారు. విద్య నేర్పిన గురువులను వారు ఘనంగా సన్మానించారు. తమ విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉన్నారని తెలుసుకున్న ఉపాధ్యాయయులు ఆనందించారు. పూర్వ విద్యార్థులు ఒకరినొకరు కలుసుకుకొని తమ పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాండు, మల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గుండాలరావు, విట్టల్, సురేందర్ పాల్గొన్నారు.

## శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన ముంబై వాసులు



శంకర్ పల్లి నవంబర్ 24(ప్రజాక్షేత్రం):

శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11వ శతాబ్దంలో శ్రీరాముడు ప్రతిష్టించిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో ఆదివారం ముంబై వాసులు స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేసి, స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డి.. ముంబై వాసులు వీణసతీష్ షా దంపతులను స్వామి వారి శేష వస్త్రంతో సన్మానించి, స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. మరకత లింగాన్ని దర్శించుకోవడం గొప్ప అనుభూతిని ఇచ్చిందని, ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని ముంబై వాసులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బిడ్డకు కీలక బాధ్యతలు

మెదటిపేజీ తరువాయి

కవిత జైలులోనే ఉన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీని ముందుండి నడిపిస్తున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం ఏర్పడి నెల తిరగకముందే ఆయన విమర్శలు చేయడం పార్టీకి నెగిటివిటీని తెచ్చిపెట్టింది. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రతి పథకంలో బొక్కలు వెతకడం.. ఏ పని ముందేసుకున్నా ప్రెస్ మీట్ పెట్టి విమర్శించడంతో కేటీఆర్ పై ప్రజలకే కాకుండా సొంతపార్టీ నేతలకు సైతం విసుగు వచ్చిందట. డిసెంబర్ 1 నుండి ప్రజాపాలన విజయోత్సవాలు.. అధికారులకు కీలక ఆదేశాలుకేవలం సోషల్ మీడియా, యూట్యూబ్ ఛానళ్ల కారణంగానే తాము ఓడిపోయామని ఆయన చెప్పడంతో పాటూ ఇప్పుడు కేవలం సోషల్ మీడియానే నమ్ముకుని రాజకీయాలు చేయడం ఆ పార్టీ నేతలకు సైతం నచ్చడంలేదట. ఇక లోక్ సభ ఎన్నికల సమయంలో ఉద్యమ పార్టీకి ఘోరపరాభవం కలగటానికి కూడా ఆయనే కారణమని విమర్శలు వచ్చాయి. కేటీఆర్ కు అర్బన్ కు రూరల్ కు తేడా తెలియదని బీఆర్ఎస్ సోషల్ మీడియా బహిరంగంగా కామెంట్లు చేసింది. కేటీఆర్ హైదరాబాద్ లో ఇచ్చిన స్పీచ్ నే ఆదిలాబాద్ లో ఇచ్చి విమర్శలపాలయ్యారు.లోక్ సభ ఎన్నికల్లో ఘోరపరాభవం తరవాత కూడా ఆయన తీరుమారలేదు. తమ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎలా వ్యవహరించారో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా ఆ తీరుగానే వ్యవహరిస్తున్నారు. దీని ఫలితంగా పార్టీకి చాలా మంది సీనియర్లు దూరం అయ్యారు. జిల్లాలు, గ్రామస్థాయిలోనూ బీఆర్ఎస్ చాలా మంది కార్యకర్తలను కోల్పోవాల్సి వచ్చింది. ఈ పరిణామాల నేపథ్యంలో కేసీఆర్ కొడుకు కేటీఆర్ ను కాకుండా కవితను ముందుంచి రాజకీయాలు చేయాలని భావిస్తున్నారట. ఈ నేఫథ్యంలోనే జైలుకు వెళ్లొచ్చిన గ్యాప్ లో కేసీఆర్ కూతురుకు రాజకీయ పాఠాలు భోదిస్తున్నారని అప్పట్లో వార్తలు వినిపించాయి.అంతే కాకుండా కవితను మందుంచి రాజకీయాలు చేసేందుకు త్వరలోనే పార్టీలో కీలక పదవి అప్పగించబోతున్నట్టు ప్రచారం జరగుతోంది. గతంలో బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలిగా గుండు సుధారాణి వ్యవహించిన సంగతి తెలిసిందే. ఆమె పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ లో చేరారు. చాలా కాలం నుండి బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలి స్థానం ఖాళీగానే ఉంది. ఇప్పుడు ఆ స్థానంలో కవితను నియమించబోతున్నట్టు తెలుస్తోంది. అదే జరిగితే కవిత పార్టీలో మరింత కీలకంగా మారే అవకాశం ఉంది. అంతే కాకుండా ఇప్పటికే కేటీఆర్ పై పార్టీలో వ్యతిరేకత నెలకొనగా కవిత జాగ్రత్తగా వ్యవహరిస్తే కేసీఆర్ తరవాత తానే కీలకంగా మారే అవకాశాలు సైతం ఉన్నాయి.

## రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఎక్కడ ప్రచారం చేస్తే అక్కడ ఓడింది



హుజురాబాద్ నవంబర్ 24 (ప్రజాక్షేత్రం):

రేవంత్ రెడ్డి మహారాష్ట్ర ఎన్నికల్లో ఎక్కడ ప్రచారం చేశాడో అక్కడ ఇండియా కూటమి తుడుచుకుపోయిందని, ఇకనైనా బుద్ధి తెచ్చుకొని వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. అబద్ధాలు ఆడడంలో రేవంత్ రెడ్డికి డాక్టరేట్ ఇవ్వొచ్చని ఎద్దేవా చేశారు. అబద్ధాలు ఆడి తెలంగాణ ప్రజలను మోసం చేసిన విష యం గమనించిన మహారాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఓడించా రని అన్నారు. రేవంత్ సర్కార్ బీఆర్ఎస్ పార్టీని బదనాం చేయా లని చూసిందని, ప్రజలు వారి మాటలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. రేవంత్ రెడ్డి వెంటనే ఆరు గారంటీలను అమలు చే యాలన్నారు. లగిచెర్లలో ఏమీ లేదని, అక్కడ తొండలు గుడ్లు పెడుతున్నాయని ముఖ్యమంత్రి అన్నాడని, కానీ రైతులు అక్కడ పచ్చని పొలాలను చూపిస్తున్నారని పేర్కొన్నారు. అక్కడ పెట్టిన అక్రమ కేసులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లగిచెర్లలో పెట్టేది ఫార్మా సిటీ కాదని, ఇండస్ట్రీయల్ ఎస్టేట్ అని ముఖ్యమంత్రి మాట మార్చారని, మరి ఫార్మా సిటీ పేరిట ఎలా జీఓ ఇచ్చారని అన్నారు. వెంటనే జీఓ మార్చి ఇండస్ట్రీయల్ ఎస్టేట్ గా ఇవ్వాలని సూచించారు. దళితబంధు కోసం నిరసన తెలిపిన రైతులపై పెట్టిన కేసులు వెంటనే తీసివేయాలని, లేనిచో అసెంబ్లీలో పోరాటం చేస్తాం అని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కూలిందని కాంగ్రెస్ నాయకులు తెగ ప్రచారం చేస్తున్నారని, అం దులో భాగంగా ఉన్న మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్ నుండి హైదరాబాద్ కు నీళ్లు ఎలా తీసుకెళతారని ప్రశ్నించారు. వారం రోజుల్లో టెండర్ లు పిలవాలని ఎలా కోరతారని అన్నా రు. దొంగ మాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులను నమ్మే పరిస్థితులు లేవని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ కు పట్టం కట్టడం ఖాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, పాల్గొన్నారు.

## యాదగిరిగుట్టలో భక్తుల రద్దీ

మెదటిపేజీ తరువాయి

పురస్కరించుకొని సత్యదేవుడి వ్రతాలు, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన దీపారాధన స్థలాల్లో భక్తులతో రద్దీ నెలకొంది. కొండపైన గర్భాలయంలో పాంచనారసింహులతోపాటు శివాలయంలో పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వరస్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కాగా, క్యూకాంప్లెక్స్‌లతోపాటు ప్రధానాలయం, కల్యాణోత్సవం, వ్రత మండపాలు, ఆలయ తిరువీధులు, శివాలయం, ప్రసాద విక్రయశాల, కొండకింద వ్రత మండపం, లక్ష్మీపుష్కరిణి, అన్నదాన సత్రం, కల్యాణ కట్ట తదితర ప్రాంగణాలు భక్తులతో రద్దీగా మారాయి. ఆలయ ఉత్తర దిశలో ఫొటోలు దిగేందుకు భక్తులు పోటీపడ్డారు. అదేవిధంగా భక్తులను కొండపైకి తరలించేందుకు ఆర్టీసీ అధికారులు ఏర్పాట్లు చేశారు. సుప్రభాత సేవతో స్వామి అమ్మవార్లను మేల్కొలిపిన అర్చకస్వాములు స్వయంభువులకు నిత్యపూజలు సంప్రదాయరీతిలో నిర్వహించారు. కొండపైన శివాలయంలో శ్రీ పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వర స్వామివారికి నిత్య పూజలు, రుద్రహవన పూజలు, శైవాగమరీతిలో నిర్వహించారు.

## జార్ఖండ్‌లో ఇండియా కూటమి నేతగా సొరెన్ ఏకగ్రీవ ఎన్నిక

రాంచీ, నవంబర్ 24 (ప్రజాక్షేత్రం):

జార్ఖండ్ రాష్ట్ర గవర్నర్ సంతోష్ గాంగ్వర్‌తో జార్ఖండ్ ముక్తి మోర్చ (జేఎంఎం) కార్యనిర్వాహక అధ్యక్షుడు హేమంత్ సోరెన్ సమావేశమయ్యారు. ఆదివారం రాంచీలోని రాజ్‌భవన్‌కు చేరుకున్న సీఎం హేమంత్ సోరెన్.. గవర్నర్‌కు తన రాజీనామా లేఖను అందజేశారు. ఆ వెంటనే సీఎం రాజీనామా లేఖను ఆయన ఆమోదించారు. ప్రభుత్వ ఏర్పాటుకు తనను ఆహ్వానించాలని గవర్నర్‌ను హేమంత్ సోరెన్ కోరారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. దీంతో తాను నవంబర్ 28వ తేదీన.. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తానని గవర్నర్‌కు హేమంత్ సోరెన్ తెలిపారు. ఈ భేటీ అనంతరం రాజ్‌భవన్ వెలుపల హేమంత్ సోరెన్ విలేకర్లతో మాట్లాడుతూ.. ఇదే విషయాన్ని వెల్లడించారు. అలాగే ఇండియా కూటమి సారథ్యంలో రాష్ట్రంలో ప్రభుత్వ ఏర్పాటుకు సంబంధించిన ప్రక్రియ ఈ రోజును ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలైన కాంగ్రెస్, ఆర్‌జేడీ పార్టీ నేతల సమక్షంలోనే గవర్నర్‌కు తన రాజీనామా లేఖను సమర్పించినట్లు చెప్పారు. ఇక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత సుభోద్ కాంత్ సహాయ్ మాట్లాడుతూ.. జార్ఖండ్‌లోని ఇండియా కూటమి అధినేతగా హేమంత్ సోరెన్‌ను ఎన్నుకున్నట్లు వెల్లడించారు. ఆయనకు పార్టీ కేడర్ మద్దతు ప్రకటించిందని గుర్తు చేశారు. దీంతో జార్ఖండ్ అసెంబ్లీలో తమ నాయకుడిగా తామంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నామన్నారు.జార్ఖండ్ అసెంబ్లీలో మొత్తం 81 స్థానాలు న్నాయి. వీటికి రెండు విడుతలుగా.. అంటే నవంబర్ 13, 20వ తేదీల్లో పోలింగ్ నిర్వహించారు. ఎన్నికల ఫలితాలు నవంబర్ 23వ తేదీన వెల్లడ య్యాయి. ఈ ఫలితాల్లో ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలకు ఓటరు పట్టం కట్టారు. అంటే జార్ఖండ్ ముక్తి మోర్చాకు 34, కాంగ్రెస్ 16, ఆర్‌జేడీ 4, సీపీఐ ఎంఎల్ 2 స్థానాలను గెలుచుకుంది. దీంతో ఈ కూటమి కి మొత్తం 56 స్థానాలను కైవసం చేసుకుంది. ఇక ఎన్డీయే కూటమి కి చాలా తక్కువ స్థానాలు.. అంటే 24 స్థానాలు దక్కించుకుంది. ఈ నేపథ్యం లో ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలు తమ నేతగా జేఎంఎం అధినేత హేమంత్ సోరెన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నేపథ్యంలో ఈ రోజు రాష్ట్ర గవర్నర్‌ను ఆయన కలిశారు. ఆ క్రమంలో తన సీఎం పదవికి చేసిన రాజీనామా లేఖను గవర్నర్‌కు అందజేశారు. దీనిని గవర్నర్ ఆమోద ముద్ర వేశారు. దీంతో ప్రభుత్వ ఏర్పాటుకు హేమంత్ సోరెన్‌ను గవర్నర్ ఆహ్వానించారు. ఈ నేపథ్యంలో నవంబర్ 28న రాజ్‌భవన్‌లో ముఖ్యమంత్రిగా హేమంత్ సోరెన్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు.


## అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

భద్రాచలం నవంబర్ 24 (ప్రజాక్షేత్రం):

అభివృద్ధి పనులు వేగవంతం చేసి, ఎవరి సిఫార్స్ లేకుండా అర్హులైన గిరిజన లబ్ధిదారులకు మాత్రమే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం భద్రాచలంలోని ఏఎంసీ కాలనీలో నిర్మాణం పూర్తయి ఖాళీగా ఉన్న ఇందిరమ్మ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఆయన పరిశీలించారు. 250 ఇండ్లు పూర్తయినా చిన్న చిన్న మరమ్మతుల కారణంగా ఖాళీగా ఉంచడంతో అవి పాడైపోవడానికి ఆస్కారం ఉంటుందని తెలిపారు. రూ.12 కోట్ల 62 లక్షలతో నిర్మాణం చేపట్టిన ఇండ్లు పేదవారైన గిరిజన లబ్ధిదారులను గుర్తించి అందించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను కోరారు. ఏజెన్సీ ఏరియా పరిధిలో టెండర్లు పూర్తి అయినవి, సగం వరకు నిర్మాణం చేపట్టి మిగిలిపోయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఉంటే జిల్లా కలెక్టర్, పీఓ ద్వారా అనుమతులు తీసుకొని పూర్తి చేయాలని అన్నారు. దీనికి ముందు మంత్రి భద్రాచలం శ్రీసీతారామ చంద్ర స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ జిల్లాలో ముగ్గురు మంత్రులం ఉన్నామని, రామాలయం అభివృద్ధి చేసి తీరుతామని, ఇప్పటికే భూ సేకరణ కోసం 60 కోట్ల రూపాయలు కేటాయించామని తెలిపారు. అనంతరం స్థానిక కేకే ఫంక్షన్ హాల్లో నియోజకవర్గ స్థాయి అధికారుల సమీక్షా సమావేశంలో పాల్గొని నియోజకవర్గం అభివృద్ధి పై చర్చించారు. ప్రతి గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. అసంపూర్తి రహదారుల నిర్మాణాలు ఉంటే వెంటనే పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఏజెన్సీ గ్రామాలలో రహదారుల నిర్మాణం ఆగిపోతే కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, జారె ఆదినారాయణ, కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్ పీ రోహిత్ రాజు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జైలులో లగచర్ల రైతులను విచారించిన ఎన్ హెచ్ఆర్ సీ


సంగారెడ్డి నవంబర్ 24 (ప్రజాక్షేత్రం):



ఇటీవల వికారాబాద్ జిల్లా లగచర్ల గ్రామంలో భూసేకరణ సభ హింసాత్మకంగా మారడం తెలిసిందే. రైతులు, గ్రామస్తులు జిల్లా కలెక్టర్ పై దాడి చేశారు. దాంతో రైతులపై పోలీసు కేసులు నమోదు కాగా, అరెస్టయిన రైతులు ప్రస్తుతం సంగారెడ్డి జైలులో ఉన్నారు. కాగా, ఈ వివాదాన్ని జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్ హెచ్ఆర్ సీ) సుమోటోగా తీసుకుంది. ఈ క్రమంలో, ఆదివారం సంగారెడ్డి జైలులో లగచర్ల రైతులను కలిసిన ఎన్ హెచ్ఆర్ సీ ప్రతినిధులు విచారణ జరిపారు. ఈ విచారణ కొద్ది సేపటి కిందట ముగిసింది. ఎన్ హెచ్ఆర్ సీ డిప్యూటీ రిజిస్ట్రార్ ముఖేశ్ నేతృత్వంలో ముగ్గురు సభ్యులు, వికారాబాద్ జిల్లా అధికారులు ఈ విచారణలో పాలుపంచుకున్నారు. ఈ మధ్యాహ్నం ప్రారంభమైన విచారణ దాదాపు 5 గంటల పాటు సాగింది. లగచర్ల కేసులో పూర్తి విచారణ చేపట్టాలని ఎన్ హెచ్ఆర్ సీ నిర్ణయించింది. ఈ విచారణ ఈ నెల 26 వరకు కొనసాగనుంది.



## హలో శుభోదయం మీ ఎమ్మెల్యే



**అశ్వారావుపేట నవంబర్ 24 (ప్రజాక్షేత్రం):**

మండల కేంద్రంలోని పేరాయిగూడెం గ్రామపంచాయతీలో ఈ రోజు ఉదయం 6 గంటల నుంచి హాలో శుభోదయం కార్యక్రమం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారు నిర్వహించి గ్రామపంచాయతీ పరిధిలోని ప్రతి వీధిని సందర్శించి స్థానికులను కలుస్తూ వారి సమస్యలు నేరుగా తెలుసుకుంటూ త్వరలోనే పరిష్కారం చూపుతానన్నారు అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అందించే పథకాలను వారికి వివరిస్తూ త్వరలోనే మరిన్ని పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయబోతుందని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని ఈ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందని భరోసా ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక చొరవతో నిధులు సమీకరించి ఈ 5 సంవత్సరాలలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు పూర్తిస్థాయిలో ప్రజలకు చేరవేసి నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తానన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు...

## రాబిన్ హుడ్ ఆర్మీ సహకారంతో అమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో వికలాంగులకు వీల్ చైర్ అందించిన ఉరుకూటి చైతన్య...



**గాజువాక, నవంబర్24(ప్రజాక్షేత్రం):**

కొత్తగాజువాకలో నివాసం ఉంటున్న పి.రాజేష్ s/o సత్యనారాయణ పేదవారు కావడంతో వీల్ చైర్ కొనలేని స్థితిలో ఉండగా ఈ విషయం ఊరుకూటి చైతన్య దృష్టికి రాగా వెంటనే స్పందించిన ఉరుకూటి చైతన్య (హ్యూమన్ రైట్స్ జోనల్ ప్రెసిడెంట్)రాబిన్ హుడ్ ఆర్మీ సహకారంతో.... అమ్మ చారిటబుల్ ట్రస్ట్ %ణతీ%. చలమయ్య గారి 101 జయంతి వేడుకలు లో భాగంగా.... ఊరుకూటీ చైతన్య ( %చీం౯ాఖీ%( హ్యూమన్ రైట్స్) గారి చేతులు మీదగా వీల్ చైర్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాట శ్రీను మాట్లాడుతూ గాజువాకలో ఏ క్షణంలోనైనా రక్తం కావాలని అడిగిన ప్రతి ఒక్కరికి వెంటనే రక్తం ఏర్పాటు చేసి చాలామంది ప్రాణాలు కాపాడుతున్న ఊరుకూటి చైతన్యకు సభాముఖంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారుఇటువంటి మంచి కార్యక్రమాలు చేస్తున్న చైతన్యకు అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు ఇతర సిబ్బంది అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాటా శ్రీను, (అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్) , భాస్కర్ ( అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ) మరియు ట్రస్ట్ సభ్యులు , స్ఫూర్తి నిరాధార ట్రస్ట్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ముగిసిన శ్రీ గౌరీ పరమేశ్వరుల లీలా మహొత్సవాలు



**విశాఖ, అల్లిపురం, నవంబర్ 24 (ప్రజాక్షేత్రం):.**

వెంకటేశ్వరమెట్టపై అక్టోబరు 26న ప్రారంభమైన శ్రీ గౌరీ పరమేశ్వరుల లీలా మహొత్సవాలు శనివారం సాయంత్రం ఊరేగింపుతో వైభవోపేతంగా ముగిసాయి. ఈ సందర్భంగా మధ్యాహ్నం భారీ అన్న సమారాధన నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గౌరీ పరమేశ్వరులకు ప్రత్యేక పూజలు చేసి, ప్రసాదాన్ని స్వీకరించారు. ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నేల వేషాలు, తప్పెటగుళ్ళు, సాముగారిడీ, చిటికెలు, చిడతల భజనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మండపం ఆవరణలో ఏర్పాటు చేసిన జబర్దస్త్ కళాకారుల స్టేజ్ ప్రోగ్రామ్, డాన్స్ బేబీ డాన్స్ విశేషంగా ఆకట్టుకుంది. లక్కీడ్రా లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. అధిక సంఖ్యలో ప్రజలు కార్యక్రమాలు తిలకించడానికి రావడంతో వెంకటేశ్వరమెట్ట వీధులన్నీ జనంతో కిటకిటలాడాయి. ప్రతి ఇల్లు బంధుగణంతో కళకళలాడింది. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకట గౌరీ శంకర గ్రంథాలయం అధ్యక్షులు పోలమరశెట్టి వెంకట శ్యామ్ కుమార్, ప్రధాన కార్యదర్శి పోలమరశెట్టి శ్రీను, కోశాధికారి సూర్యశెట్టి నర్సింగరావు, ఉపాధ్యక్షులు బుద్ధ గోపాలకృష్ణ, శరగడం భాస్కరరావు, ఉప కార్యదర్శి రాపేటి బాబాజీ, రాపేటి చంద్రశేఖర్, ఉప కోశాధికారి నారెండ్ల కృష్ణ పాపారావు, సలహా సంఘం సభ్యులు మళ్ళ అప్పల శ్రీనివాస్, యల్లపు నాగేశ్వరరావు, బీవీడీ నాయుడు, ఆడారి నూకరాజు, కమిటీ సభ్యులు సూరిశెట్టి ప్రసాద్, యలగ కనకరాజు, బొడ్డేటి మోహన్, ఆడారి ఈశ్వరరావు, శరగడం కనకారావు, కాండ్రేగుల బాబు నాయుడు, పోలమరశెట్టి సతీష్ , రాంబాబు, శరగడం దేవరాజు, ప్రజాప్రతినిధులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈ నెల 29న విశాఖలో ప్రధాన మంత్రి పర్యటన..!

### - సభ ఏర్పాట్లు, రోడ్ షో నిర్వహణ తదితర అంశాలపై ప్రజాప్రతినిధులతో కలెక్టర్ సమీక్ష



**విశాఖపట్టణం, నవంబర్ 24(ప్రజాక్షేత్రం):**

ఈ నెల 29వ తేదీన దేశ ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన దాదాపు ఖరారైన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ విభాగాల ఉన్నతాధికారులతో కలిసి కలెక్టరేట్ మీటింగు హాలులో ఆదివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రోడ్ షో నిర్వహణ, ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో సభ నిర్వహణ, ప్రజల సీటింగ్ ఏర్పాట్లు, రవాణా సదుపాయం తదితర అంశాలపై విశాఖపట్టణం ఎంపీ ఎం. శ్రీభరత్, పశ్చిమ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గణబాబు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్ బాబు, అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి వచ్చే వీఐపీల రాక, ప్రధాన మంత్రికి స్వాగతం ఏర్పాట్లు, రోడ్ షో, ప్రజలకు తాగునీరు, ఆహారం, ఇతర కనీస వసతుల కల్పన తదితర అంశాలపై ప్రజా ప్రతినిధులు, అధికారులు సలహాలు, సూచనలు అందజేశారుప్రధాన మంత్రి పర్యటనకు సంబంధించిన అంశాలపై ముందుగా జిల్లా కలెక్టర్ వివరించారు. కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర గవర్నర్, ఉప ముఖ్యమంత్రి వస్తున్నారు కావున వారు ఉండేందుకు బస ఏర్పాట్లపై చేపట్టబోతున్న ప్రాథమిక చర్యలను వెల్లడించారు. గవర్నర్ నోవొటెల్, ముఖ్యమంత్రి పోర్టు గెస్ట్ హౌస్ లో ఉండేందుకు ప్రాథమికంగా చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 29వ తేదీ సాయంత్రం ప్రధాన మంత్రి ఐఎన్ఎస్ దేగాకు చేరుకొని అక్కడ నుంచి రోడ్డు మార్గం లేదా వాయు మార్గం ద్వారా ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానానికి చేరుకుంటారని, అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడతారని వివరించారు. వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, పూర్తైన ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు ఉంటాయని తెలిపారు. ఎయిర్ పోర్టు నుంచి రోడ్డు మార్గం ద్వారా వచ్చినట్లయితే టైకూన్ జంక్షన్ నుంచి ఎస్పీ బంగ్లా వరకు ప్రధాని రోడ్ షో ఉండొచ్చని పేర్కొన్నారు. దీనికి సంబంధించి ప్రాథమికంగా జిల్లా యంత్రాంగం నుంచి చర్యలు చేపడతున్నట్లు ప్రజా ప్రతినిధులకు వివరించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సహకారం అందించాలని కలెక్టర్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

**ప్రధాని పర్యటన షెడ్యూల్, కార్యక్ర8మాల నిర్వహణ(%Tentative)**

%ప్రాథమిక షెడ్యూల్ ప్రకారం విశాఖపట్టణం ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించే బహిరంగ సభ, రోడ్ షో పర్యటన సందర్భంగా ఈ నెల 29వ తేదీ సాయంత్రం 3.40 గంటలకు వాయు మార్గం ద్వారా ఐఎన్ఎస్ దేగాకు చేరుకుంటారు. అక్కడ నుంచి రోడ్డు మార్గం ద్వారా కాన్వెంట్ జంక్షన్, రైల్వే స్టేషన్, సంపత్ వినాయక్ టెంపుల్, టైకూన్, సిరిపురం జంక్షన్ మీదుగా ఎస్పీ బంగ్లా రోడ్డు నుంచి ప్రధాన వేదిక వద్దకు 4.40 గంటలకు వస్తారు. ఈ క్రమంలో టైకూన్ జంక్షన్ నుంచి ఎస్పీ బంగ్లా వరకు 500 మీటర్ల మేర రోడ్ షో నిర్వహిస్తారు. ప్రజలకు అభివాదం చేసుకుంటూ ప్రధాని బహిరంగ సభకు చేరుకుంటారు. అక్కడ నిర్దేశించి కార్యక్రమంలో 4.45 నుంచి 5.00 గంటల వరకు పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడటంతో పాటు రాష్ట్ర గవర్నర్, రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిలతో కలిసి వివిధ ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు. అనంతరం 5.45 గంటలకు సభ నుంచి ఎయిర్ పోర్టుకు తిరుగుపయనమవుతారు.పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చీ, జీవీఎంసీ కమిషనర్ పి. సంపత్ కుమార్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, ఆర్డీవోలు పి. శ్రీలేఖ, సంగీత్ మాథుర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకే హెల్మెట్‌లు పంపిణీ

### - జర్నలిస్టులకు శక్తిమేర సాయం అందిస్తా
### - ఫెడరేషన్ ఆధ్వర్యంలో 8న కార్తీక వన సమారాధన



**సీతంపేట, నవంబర్ 24(ప్రజాక్షేత్రం):**

నగరంలో జర్నలిస్టులకు తన శక్తిమేర సహాయం అందిస్తానని ఏపి ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ చైర్మన్ , ఉపకార్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ కంచర్ల అచ్యుతరావు పేర్కొన్నారు. ఆదివారం ఇక్కడ పౌరగ్రంథాలయంలో ఏపి వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, ఏపి బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్, ఏపి స్మాల్ అండ్ మీడియమ్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ విశాఖ యూనిట్ల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కంచర్ల అచ్యుతరావు మాట్లాడుతూ రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు అత్యధికంగా జరుగుతున్నట్లు గుర్తించానన్నారు. అయితే విశాఖ నగరంలో రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు తన వంతుగా జర్నలిస్టులకు ఉచితంగానే హెల్మెట్ లు అందజేస్తున్నామన్నారు. ఇప్పటికే కొంత మంది జర్నలిస్టులకు అందజేయడం జరిగిందని భవిష్యత్తులో కూడా మరిన్ని హెల్మెట్ లు అందిస్తామన్నారు. అప్పటికి ఎవరికైనా హెల్మెట్ అందకపోతే తమ ఉపకార్ ట్రస్టు కార్యాలయంలో సంప్రదించి ఉచితంగా తీసుకోవచ్చునన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా జర్నలిస్టులకు సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. అయితే చలన చిత్ర నిర్మాతగా తన వంతు సహాయం చేయాలని నిర్ణయించి అందులో జర్నలిస్టులు, కళాకారులు, నిరుపేదలకు తన పరిధి మేరకు సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో కూడా తన ట్రస్టు సేవలు కొనసాగుతాయన్నారు. జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, విశాఖ అర్బన అద్యక్షులు పి.నారాయణ్ లు మాట్లాడుతూ ఉమ్మడి విశాఖలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. అలాగే ఇళ్ల స్థలాల సమస్యపై కూడా నిరంతరం తమ వంతు ప్రయత్నం చేస్తున్నామన్నారు. అలాగే పెండింగ్ సమస్యలపై కూడా తమ రాష్ట్ర కార్యవర్గం దృష్టిసారించిందన్నారు. డిసెంబర్ 8న శివాజీపార్కులో జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యుల కోసం ప్రత్యేకంగా కార్తీక వనసమారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వీరు చెప్పారు. ఆ రోజు ఉదయం నుంచి అల్పాహారంతో ప్రారంభమై సాంస్కృతిక కార్యక్రమాలు, లక్కీడిప్ కొనసాగుతాయన్నారు. మధ్యాహ్నం విందు భోజనం అనంతరం ఇతర కార్యక్రమాలుతో ముగుస్తాయన్నారు. ఇందుకు సంబంధించి తమ కార్యవర్గం ఏర్పాట్లు చేస్తుందన్నారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ నగర కార్యదర్శి జి.శ్రీనివాసరావు, బ్రాడ్ కాస్ట్ నగర అధ్యక్ష, కార్యదర్శులు, ఇరోతి ఈశ్వరరావు, మధన్, స్మాల్ అండ్ మిడియం పేపర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు జగన్మోహన్, కె.శ్రీనివాసరావు, అర్బన్ యూనిట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ దవళేశ్వరం రవికుమార్, ఉపాధ్యక్షులు బండారు శివప్రసాద్, ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు వై. రామ కృష్ణ, నాయుడు, శేషు, శర్మ, త్రినాధ్ ఆయా కార్యవర్గాల సభ్యులు పాల్గొన్నారు.

# దుర్గభవానీ దీక్షాపరుల ఇరుముడి

### - నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు వాడే.వీరాస్వామి గారు

**దమ్మపేట నవంబర్ 24 (ప్రజాక్షేత్రం)**



అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం మందలపల్లి గౌడ కాలనీ నందు దుర్గా భవానిల గురుస్వామి పర్సా .నాగరాజు గారి ఆహ్వానం మెరకు శ్రీ దుర్గ భవాని దీక్షాపరుల ఇరుముడి కార్యక్రమం కి ముఖ్య అతిథి గా హాజరు అయ్యి ప్రత్యేక పూజ కార్యక్రమం లో పాల్గోని దుర్గమ్మ ఆశిస్సులు అందుకున్నా తదుపరి దుర్గా భవాని మాలధారులు మరియు గురుస్వామి పర్సా నాగరాజు గారు ముఖ్య అతిథి వాడే వీరాస్వామి గారికి పూల మాల వేసి శాలువ తో సత్కారించారు...ఈ సందర్భంగా వాడే వీరాస్వామి గారు మట్లాడుతూ దుర్గమ్మ తల్లి దివ్య ఆశిస్సులు ఉండాలి అని సుఖ సంతోషలతో పాడిపంటలతో తులతూగాలని ఆకాంక్షించారు. ఈ ఇరుముడి కార్యక్రమం నందు దుర్గా భవాని మాలధారులు పర్సా వెంకటేశ్వరరావు గారు,వీరంకి సాయి గారు, సాయి గారు,శివ గార్లు పాల్గొన్నారు

# కమెడియన్ ఆలీకి నోటీసులు.. రిప్లై ఎలా ఉంటుందో?

**నవాబ్ పేట నవంబర్ 24 (ప్రజాక్షేత్రం):**




అక్రమంగా ఏదైనా నిర్మాణం సాగిస్తున్నారా.. అయితే మీకు నోటీసులు వస్తాయి సుమా. హైదరాబాద్ లో అక్రమ నిర్మాణాలపై అధికారులు పూర్తి దృష్టి సారించారు. ఇప్పటికే హైడ్రా ధాటికి ఆక్రమణదారుల గుండెలు ఘుభేల్ మంటుంటే, మరో వైపు పంచాయతీ అధికారులు కూడా ఎక్కడ అక్రమ కట్టడాలు నిర్మిస్తుంటే అక్కడ వాలిపోతున్నారట. అందుకే హైదరాబాద్ నగరంలో ఏదైనా స్థలం కొనుగోలు చేయాలన్నా, గృహాలు చేయాలన్నా అసలు అన్నీ ధృవీకరణ పత్రాలు ఉన్నాయా లేవా అంటూ కొనగోలు దారులు ఆరా తీస్తున్నారట. అయితే తాజాగా పంచాయతీ అధికారులు షాకింగ్ న్యూస్ వెల్లడించారు.హైదరాబాద్ లో అక్రమ నిర్మాణాలపై ఇప్పటికే సంబంధిత అధికారులు పూర్తి దృష్టి సారించిన విషయం తెలిసిందే. అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్న వారిని గుర్తించి నోటీసులు సైతం జారీ చేస్తున్నారు వారు. ఆ నోటీసుల పర్వం ప్రస్తుతం టాలీవుడ్ కమెడియన్ ఆలీ వరకు చేరింది. అక్రమంగా ఫామ్‌హౌస్ నిర్మిస్తున్నారంటూ పంచాయతీ కార్యదర్శి శోభారాణి తాజాగా నోటీసులు జారీ చేయడం సంచలనంగా మారింది.వికారాబాద్ నవాబ్ పేట లోని ఏక్ మామిడి రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 345 లో ఆలీ తండ్రి భాషా పేరు మీద ఫామ్ హౌస్ ఉంది. ఈ ఫామ్ హౌస్‌లో ఎటువంటి అనుమతులు లేకుండా ఆలీ అక్రమంగా నిర్మాణాలు జరుపుతున్నట్లు అధికారులు గుర్తించారట. గ్రామపంచాయతీ కార్యదర్శి శోభారాణి అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని గుర్తించి ఈనెల 5వ తేదీన నోటీసులు జారీ చేశారు. అయితే ఆ నోటీసులకు ఎటువంటి రిప్లై లేకపోవడంతో మరో నోటీసును కూడా జారీ చేశారు. రెండవ నోటీసులో నిర్మాణానికి ఎలాంటి అనుమతులు ఉన్నాయో, అందుకు సంబంధించిన అన్ని ధ్రువీకరణ పత్రాలను తీసుకుని గ్రామపంచాయతీ కార్యాలయంను సంప్రదించాలని పంచాయతీ కార్యదర్శి తెలిపారు. కాగా రెండు దఫాలుగా నోటీసులు అందుకున్న ఆలీ, ఈ విషయంపై న్యాయవాదులతో చర్చలు జరుపుతున్నారని తెలుస్తోంది. అసలు అక్రమంగా నిర్మాణాలు సాగుతున్నాయన్న విషయం ఏమో కానీ ఆలీకి ఉన్న క్రేజ్ నేపథ్యంలో నోటీసులు జారీ చేయడం మాత్రం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.

## పంచాయతీ కార్మికులతో కలిసి వీధులను శుభ్రం చేసిన ఎమ్మెల్యే



**అశ్వరావుపేట నవంబర్ 24 (ప్రజాక్షేత్రం):**

పరిసరాలు ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చెప్పారు. ఈరోజు అశ్వారావుపేట మండలంలో గుడ్ మార్నింగ్ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ డోర్ టు డోర్ తిరుగుతూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి చెత్తాచెదారం శుభ్రం చేసి, పరిసరాలను ప్రతి ఒక్కరు పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు.

## కేంద్ర సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



**దమ్మపేట నవంబర్ 24 (ప్రజాక్షేత్రం):**

కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మోదీ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని భారతీయ జనతా పార్టీ మండల నాయకులు ప్రసాద్ అన్నారు. ఆదివారం దమ్మపేట మండలం జమీందారు బజార్ గ్రామంలో నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలపై కరపత్రాలతో విస్తృత ప్రచారం నిర్వహించారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం దేశ ప్రజల సంక్షేమ కోసం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పూచి ప్రసాదు కారం రత్నకుమారి మడకం నీల గూడ ముత్యాలరావు మరియు బిజెపి కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరవ్వడం జరిగినది

ప్రజాక్షేత్రం PRAJA KSHETRAM

సోమవారం 25 నవంబర్ 2024

# కోటబొమ్మాళి కిట్టుపురం గ్రామంలో దళితులపై జరిపిన పాశవిక దాడిని ఖండించండి

విశాఖపట్నం, నవంబర్ 24(ప్రజాక్షేత్రం):

26ి11ి2024 న కోటబొమ్మాళి లో జరుగు ధర్నా ను జయప్రదం చేయండి kvps శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం,కిట్టుపురం గ్రామంలో దళితుడైన చల్లా అప్పలరాజు 26ి10ి2024 రాత్రి 9.30 గం లకు మూత్రవిసర్జనకు వూరిప్రక్కన కారు వుండగా, కారు ప్రక్కన ఉన్న డ్రైనేజీ కాలువలో మూత్ర విసర్జన చేసుకొని వస్తుండగా, మా కారు ప్రక్కన మూత్రవిసర్జన చేస్తావా అని పెట్టందార్లయిన ధర్మాన శ్రీను, ధర్మాన ప్రసాదరావు, వారి ఆధ్వర్యంలో వారి అనుచరులు అప్పలరాజు పై దాడి చేసి కొడుతుండగా, అప్పలరాజు భార్య, అన్నా, వదిన, అక్కగారలు పెత్తందార్లను బ్రతిమలాడి అప్పలరాజును విడిపించుకొని వెళ్లారు. పెత్తందార్లు తనను ఏమయినా చేస్తారేమో నని భయంతో అప్పలరాజు కోటబొమ్మాళి పోలీసు స్టేషన్ కు వెళ్ళి పోలీసులకు ఫిర్యాదు చేశారు. SI గారు కంప్లయింట్ తీసుకోకుండా రేపు ఉదయం రమ్మన్నారు. పెత్తందార్లు తనను చాంపుతారని అప్పలరాజు చెప్పగా, SI గారు కానిస్టేబుల్ ను యిచ్చి పంపారు. కానిస్టేబుల్ ఇంటి వరకూ వచ్చి వెళ్లిపోయాడు. అదే రాత్రి పెత్తందార్లు అప్పలరాజు ఇంటి మీదకు వచ్చి, మా మీదనే ఫిర్యాదు చేస్తావా, రేపు నిన్ను చంపేస్తామని అప్పలరాజును బెదిరించి వెళ్లారు. 27ి10ి2024 ఉదయం 7.30గం లకు పెత్తందార్లు అప్పలరాజు ఇంటిలోకి జొరబడి అప్పలరాజునూ, భందువులనూ, విపరీతంగా కొట్టారు. అప్పలరాజు భార్య దమయంతిని ఇనపరాడ్డుతో తలపై కొట్టగా దమయంతి తలపగిలి స్పృహ తప్పి పడిపోగా, దమయంతి చనిపోయిందని పెత్తందార్లు పారి పోయారు. 27ి10ి2024 ఉదయం 9.30 గంలకు దమయంతిని తీసుకొని కోటబొమ్మాళి పోలీసు స్టేషన్ కు వెళ్ళగా అప్పుడు కూడా SI గారు కంప్లయింట్ తీసుకోలేదు. పై పెచ్చు పెత్తందార్లతో రాజీ చేసుకొమ్మని, లేకపోతే 4 ,5 కేసులు పెట్టి అప్పలరాజు మీద రౌడి షీట్ ఓపెన్ చేస్తానని SI గారు బెదిరించారు. దమయంతికి తలనుండి రక్తం విపరీతంగా కారుతుండడంతో అప్పలరాజు తనే హాస్పిటల్ కు తీసుకెళతానన గా SI గారు తనకు ఇష్టం వచ్చిన maat-ter రాసుకొని, అప్పలరాజు తో సంతకం తీసుకొని పంపారు. అప్పలరాజు తన భార్యను టెక్కలి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా, డాక్టర్ గారు విషయం తెలుసుకొని MLC విభాగానికి పంపారు. ఆసుపత్రి నుంచి




MLC రిపోర్ట్ వస్తేగాని SI గారు కేసు నమోదు చేయలేదు. 27ి10ి2024. కేసు నమోదు చేసిన ఇంతవరకూ దోషులను ఎవ్వరినీ అరెస్టు చేయలేదు. దోషులైనా పెత్తందార్లను తప్పించడానికి కోటబొమ్మాళి పోలీసులు తీవ్ర ప్రయత్నం చేస్తున్నారు. పెత్తందార్ల అమానుష దాడుల నుంచి దళితులను రక్షించాలని, దోషులను రక్షించాలని చూస్తున్న కోటబొమ్మాళి SI గారిని సస్పెండ్ చేయాలని,26ి11ి2024 ఉదయం 10 గం లకు కోటబొమ్మాళి MRO ఆఫీస్ దగ్గర, పోలీస్ స్టేషన్ దగ్గర దళితులచే జరుగు ""ధర్నా"" కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసినదిగా అందరికీ కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం విజ్ఞప్తి చేస్తున్నది సామాజికాభినందనలతో మీ కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (kvpsవిశాఖ జిల్లా కమిటీ తరపున

## ఆర్థిక సహాయం అందజేసిన తాజా మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా





నర్సాపూర్ నియోజవర్గం నవంబర్, 24.( ప్రజాసేత్రం)

నర్సాపూర్ నియోజవర్గం శివంపేట మండలం శభాష్ పల్లి గ్రామానికి చెందిన షేక్ మొయినుద్దీన్ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు పబ్బ మహేష్ గుప్తా ఆ బాధిత కుటుంబాన్ని పరామర్శించి అన్ని విధాలుగా ఆదుకుంటానని 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు అదే గ్రామానికి చెందిన ముస్కూరు సాయిలు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం వేసుకున్న ప్రముఖ సంఘ సేవకులు పబ్బ మహేష్ గుప్తా అలాగే 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమా నికి తాజా మాజీ సర్పంచ్ పార్వతి సత్యం టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బిక్ష పతి ఉస్మాన్ నర్సింలు యాదగిరి రమేష్ స్వామి రాజు యాదగిరి ఆంజనే యులు బాలేష్ సురేందర్ శేఖర్ నరేష్ మధు అరవింద్ తదితరులు పాల్గొన్నార

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కార్తీకమాస వనభోజనాలు



నాంపల్లి నవంబర్ 24(ప్రజాక్షేత్రం)

నాంపల్లి మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కార్తీకమాసం వనభోజనాలు శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో వనభోజనాలు ఏర్పాటు చేశారు పద్మశాలి కుల బంధువులు పాల్గొనడం జరిగింది. అంతకు ముందు స్వామివారి భక్తులు నియమ నిబంధనలతో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు స్వామివారి ఆశీర్వాదాలు పొందారు ఈ కార్యక్రమంలో శ్రీ మార్కండేయ దేవాలయ కమిటీ చైర్మన్ కోట రఘునందన్, గుర్రం గణేష్, గుర్రం వెంకటేశ్వర్లు, పిల్లలమర్రి కిరణ్ కుమార్, గోలి కృష్ణ, గుర్రం భర్తయ్య, భక్తులు స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొని కార్తీక మాస వనభోజనాలు కార్యక్రమం విజయవంతం చేశారు

## ధ్వజ స్థంభం ప్రతిష్ట మహోత్సవం

నర్సాపూర్ నియోజకవర్గం నవంబర్, 24.( ప్రజాక్షేత్రం)




శివంపేట మండలం గుడి ఊరు గ్రామంలోని శ్రీమన్ మహా గణాధిపతి సహిత పార్వతీ సోమేశ్వర స్వామి దేవాలయంలో శిలా ధ్వజ స్థంభం ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం 8 గంటలకు గణపతి పూజ పుణ్యాహవాచనం,పంచ గవ్య ప్రాషణ , ఆచార్యది రుత్విక్ వరణ0 దీక్షా ధారణ , అంకురార్పణ, అఖండ దీపస్థాపన,పంచ మండపారాధన, జలాది వాసం,వాస్తు పర్యగ్నీకరణం మూల విరాట్ కి అభిషేకం, సాయంకాలం, దాన్యాధివాసం, పుష్పాధివాసం, అన్నాధివాసం,శయ్యదివాసం, స్థాపిత దేవతా హెూమం,ప్రదోష కాల పూజ ,హారతి, మంత్రపుష్పంజరిగినది. శాస్త్రుల లలితా మణిక్యశర్మ గారి కనుసన్నల్లో కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ధ్వజ స్థంభం దాత ఇంద్రేశం గ్రామ నివాసులుపట్లోల్ల బలరాం గారి కుమారులు మరియు కుమార్తెలు మరియు శివంపెట్ నివాసులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్ మరియు చంది నివాసి పుల్లగుర్ల అంజిరెడ్డి గార్లు, మరియు కావేటి యాదగిరి యాదవ్ దంపతులు ,కామాల య్యగారి సత్యనారాయణ , శివంపేట్ మండల బీజేవైఎం అధ్యక్షులు బల్కంపేట భాస్కర్, అరిగే యాదగిరి మరియు రమణ గౌడ్ దంపతులు పాల్గొన్నారు,...పోగుల కొండ వేంకటేశ్వర శర్మ మరియు బ్రాహ్మణ బృందం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు

## నల్ల పోచమ్మ అమ్మను దర్శించుకొన్న

- బి ఆర్ ఎస్ పార్టీ జహీరాబాద్ అధ్యక్షులు తట్టు నారాయణ

సంగారెడ్డి జిల్లా నవంబర్ 14 (ప్రజాక్షేత్రం)



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ బొరంచా నల్ల పోచమ్మ అమ్మ వారిని దర్శించుకున్న జహీరాబాద్ మండల బిఆర్ఎస్ లిపార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, జహీరాబాద్ మండల బీసీ సెల్ అధ్యక్షులు అమిత్ కుమార్ ,పట్టణ బిసి సెల్ అధ్యక్షులు రాజా రమేష్, తాజా మాజీ సర్పంచులు చిన్న రెడ్డి,కరుణ్ రాజ్, దిడిగి మాజీ ఉప సర్పంచ్ రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ నవీన్, ఈశ్వర్, రవి ,సతీష్, సాయి తదితరులు అనంతరం దిడిగి బిఆర్ఎస్ యువ నాయకులు సుమన్ ముదిరాజ్ మొక్కులో భాగంగా అమ్మ దగ్గర ఏర్పాటు చేసిన విందులో తదితరులు పాల్గొన్నారు

## జిల్లా స్థాయిలో ప్రతిభను చాటిన పీచెర్యగాడి పాఠశాల విద్యార్థులు!

సంగారెడ్డి జిల్లానవంబర్ 24 (ప్రజాసేత్రం)

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం బాలల వైజ్ఞానిక ప్రదర్శన జిల్లా స్థాయి కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పీచే ర్యాగడి మండలం కోహిర్ విద్యార్థినిలు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమం ముగింపు సమావేశంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమంలో మా పాఠశాల విద్యార్థినిలు స్వాతి, స్నేహ, సీమ, భవాని, సన, శ్రీనిధి , సంజన, వైష్ణవి, సంధ్య, నందిని, డి భవాని, పి. జి వైష్ణవి ,పాల్గొనడం జరిగిందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పీచేర్యాగడి ప్రధానోపాధ్యాయులు పి సురేష్ అన్నారు. చక్కని కోలాట ప్రతిభను కనబరిచిన మా విద్యార్థినిలకు జిల్లా జాయింట్ కలెక్టర్ చంద్రశేఖర్ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మెచ్చుకొని అభినందించారు అని అన్నారు. జిల్లా స్థాయిలో చక్కని కోలాట ప్రదర్శన ఇచ్చి అందరి మన్నలను పొందిన పాఠశాల విద్యార్థినుల కు ప్రధానోపాధ్యాయులు అభినందిస్తూ ఇంతటి చక్కని కోలాటం ప్రదర్శించిన మా విద్యార్థినిలు మా పాఠశాలకు గర్వకారణం అని అన్నారు. కనులవిందుగా సాగిన కోలాట ప్రతిభను ఆలకించి సంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ చంద్రశేఖర్ సంగారెడ్డి




ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మెచ్చుకొని బహుమతిని ప్రధానం చేశారని అన్నారు. మా పాఠశాల విద్యార్థినిలకు చక్కని కోలాట ప్రతిభను నేర్పించిన పాఠశాల మాజీ విద్యా కమిటీ చైర్మన్ కె కృష్ణ ప్రధానోపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థి విద్యార్థినిలతో ఎల్లవేళలా అందుబాటులో ఉండి విద్యతో పాటు నైతిక విలువలను నేర్పుతూ ఆటపాట,సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొనటానికి ప్రోత్సహిస్తున్న మా పాఠశాల ఉపాధ్యాయులు ఎల్సి మేడం స్వాతి మేడం గురు లింగయ్య వలి పద్మయ్య సార్శరణప్ప హెప్సిబా మేడంకు పాఠశాలప్రధానో పాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారుతదితరులు పాలుగోన్నారు

## తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టులు వినతిపత్రం

సంగారెడ్డి జిల్లా నవంబర్ 24 (ప్రజాక్షేత్రం)

జహీరాబాద్ నియోజకవర్గం తెలంగాణ ఉర్దూ జర్నలిస్టులు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అక్రిడేషన్ కార్డ్ కి సంబంధించిన హైకోర్టు ఇచ్చిన తీర్పుని అమలు చేయాలి టి యు డబ్ల్యూ జేయు నాయకుల డిమాండ్ జహీరాబాద్ సంగారెడ్డి జిల్లా తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి కి తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు వినతి పత్రం సమర్పించారు వినతిపత్రం సమర్పించడానికి గల ముఖ్య ఉద్దేశం ఏమిటి అంటే తెలంగాణ రాష్ట్రంలో రోజురోజుకీ జర్నలిస్టులకు అన్యాయం జరుగుతున్న విషయం తెలిసిందే అందుకోసం తెలంగాణ హైకోర్టు జర్నలిస్టులకు సంబంధించిన అకర్డేషన్ మండల్ పరిధిలో ఉన్న రిపోర్టర్లకు కూడా ఇవ్వాలి ఉర్దూ రిపోర్టర్లకు కూడా సమాన హక్కు కల్పించాలి అని ఇచ్చిన తీర్పుని అమలు చేయాలని శనివారం వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సీనియర్ జర్నలిస్ట్ కరీముద్దీన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రోజురోజుకు జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి అన్యాయం చేస్తుంది అని పేర్కొన్నారు అందుకే రాష్ట్రవ్యాప్తంగా మీడియా అకాడమీ చైర్మన్ సంబంధించిన అధికారులకు ఇప్పుడు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి



కూడా హైకోర్టు ఇచ్చిన తీర్పుని అమలు చేస్తూ ఉర్దూ రిపోర్టర్లకు న్యాయం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది ఎందుకు సంబంధించిన అధికారులు కూడా అనుకూలంగా స్పందించి త్వరలో దీనిపై చర్చించి సంబంధించిన అధికారులతో మాట్లాడి హైకోర్టు ఇచ్చిన తీర్పుని అమలు చేకూర్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో షేక్ అయోగ్ ప్రధాన కార్యదర్శి తెలంగాణ స్టేట్ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ మరియు జిల్లా యూనియన్ సభ్యులు మహమ్మద్ ఘాసోయిద్దిన్ నిజమి ప్రతినిధి ఏతేమాద్ పేపర్ , వసి%శీ% గౌరి ప్రతినిధి సియాసత్ , మొహమ్మద్ సలీం ప్రతినిధి సహాఫీ దక్కన్, మహమ్మద్ మాజీద్ రాష్ట్ర సహారా మహమ్మద్ ఫయాజ్, మహమ్మద్ జఫర్, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

సంగారెడ్డి జిల్లా నవంబర్ 24 (ప్రజాక్షేత్రం)

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ సంగారెడ్డి జిల్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన 1998.1999. సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు అందరూ కలిసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రామచంద్రపురం లో విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో గత 25 సంవత్సరాల క్రితం 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులందరూ కలిసి పాత గుర్తింపులు చేసుకున్నారు తనకు పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ 25 సంవత్సరాలు పూర్తి అయిన మేము మిమ్మల్ని పూర్తిస్థాయిలో మర్చిపోయిన సరే మీరు 25 సంవత్సరాల తర్వాత మమ్మల్ని గుర్తించి ఇలాంటి కార్యక్రమం నిర్వహించి మమ్మల్ని ఆహ్వానించడం ఎంతో సంతోషకరం ఉన్నదని హర్షం వ్యక్తం చేశారు ఇలాంటి సాంప్రదాయాలు గతంలో చదువుకున్న విద్యార్థుల దగ్గర్నే మాత్రమే ఉన్నాయి ఇప్పుడు చదువుకున్న పిల్లలకు ఇవన్నీ ఎలాంటి సంప్రదాయాలు



లేవు అని పేర్కొన్నారు అదేవిధంగా 25 సంవత్సరాల క్రితం పదో తరగతి పూర్తి చేసుకున్న న్యాయవాది ఓం ప్రకాష్ మాట్లాడుతూ 25 సంవత్సరాల తర్వాత పదో తరగతిలో చదువుకున్న విద్యార్థు లందరూ కలుసుకోవడం చాలా ఆనందంగా కనిపిస్తుంది అదే పేర్కొన్నారు నిరంతరం కార్యక్రమం అన్నదానం మరియు ఆటో పాటలు డాన్సింగ్లతో విద్యార్థులందరూ సంబరాలు చేసుకున్నా రు ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## నేడు బీసీ రణభేరి మహాసభ

- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య వెల్లడించారు.



హైదరాబాద్ నవంబర్ 24 (ప్రజాక్షేత్రం):

సోమవారం బీసీ రణభేరి మహాసభ నిర్వహించనున్నట్టు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య వెల్లడించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని.. ఇందుకోసం రేపటి నుంచి జరగనున్న శీతాకాల సమావేశాల్లో పార్లమెంటులో బీసీ బిల్లు ప్రవేశ పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం బీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. బీసీలకు కేంద్రస్థాయిలో ఒక్క స్కీమ్ కూడా లేదని, దశాబ్దాలుగా ఈ వివక్ష కొనసాగుతోందని పేర్కొన్నారు. రేపు జరగబోయే రణభేరి సభకు అఖిలపక్ష నేతలు అంతా వస్తున్నారని కృష్ణయ్య తెలియ జేశారు.

## భాదిత కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా



నర్సాపూర్ నియోజకవర్గ నవంబర్, 24. (ప్రజాక్షేత్రం)

నర్సాపూర్ నియోజకవర్గం శివంపేట్ మండల్ చండి గ్రామంలో ఇటీవల మరణించిన కుమ్మరి చిత్తరి కుటుంబన్ని పరామర్శించి నా ప్రముఖ సంఘ సేవకులు ఆపద్బాంధవుడు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అలాగే వారి కుటుంబానికి తన సొంత నిధుల నుండి 5000.వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు ముత్యాంరెడ్డి,మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ నాయకులు వెంకట్ రెడ్డి,కృష్ణ రెడ్డి,కుమ్మరి రాజయ్య, కుమ్మరి నర్సిములు, కుమ్మరి గోపాల్, చాకలి మల్లయ్య, కుమ్మరి గిరి, కుమ్మరి గోపాల్, కుమ్మరి బిక్షపతి,కుమ్మరి యాదగిరి కుమ్మరి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## గుంతల మయంగా మారిన రోడ్డు



నర్సాపూర్ నియోజక. నవంబర్, 24.)ప్రజాక్షేత్రం)

మెదక్ జిల్లా శివ్వంపేట మండలం సికింద్లపూర్ గ్రామ శివారులో వెలసిన శ్రీ స్వయంభు లక్ష్మీ నరసింహా స్వామివారి ఆలయనికి వెళ్లే ప్రధాన రహదారి గుంతల మయంగా మారింది.గుంతలుగా మారిన రోడ్లతో స్థానిక వాహన దారులు భక్తులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం అని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు సంబంధిత అధికారులు మరమ్మతులు చేపట్టాలని స్థానిక వాహనదారులు, భక్తులు కోరుతున్నారు.